విశాలాంధ్ర
శుక్రవారం 11, నవంబరు 2022
6

యువత సోషల్ మీడియా ఉచ్చులో పడొద్దు

జీవితాన్ని ఆనందిస్తూ... ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి
జిల్లా స్థాయి యువజనోత్సవాల ప్రారంభోత్సవంలో కలెక్టర్

విశాలాంధ్ర-విజయనగరం: బంగారు భవిష్యత్తును నాశనం చేసే సోషల్ మీడియా ఉచ్చులో యువత పడొద్దని, అనవసర ప్రలోభాలకు గురి కాకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లాలోని యువతీ, యువకులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి అన్నారు. ప్రణాళికాయుతంగా వ్యవహరిస్తూ జీవితాన్ని ఆనందిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. మనిషి జీవితంలో యవ్వన దశ చాలా అద్భుతమైనదని దాన్ని పూర్తిస్థాయిలో ఆస్వాదించాలని సూచించారు. ఈ దశలో వచ్చే అన్నిరకాల అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని హితవు పలికారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని నిర్వహించే జాతీయ యువజనోత్సవాల్లో భాగంగా స్థానిక సంగీత కళాశాలలో గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాలను జిల్లా కలెక్టర్ సూర్యకుమారి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. వివిధ రకాల పోటీలను, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించి కాసేపు తిలకించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యవ్వన దశలో వచ్చే ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకుంటూ బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. కేవలం ఒకే అంశా నికి అతుక్కొని ఉండిపో కుండా అన్ని రకాల అంశాలను నేర్చుకోవాలని చెప్పారు. సోషల్ మీడియా వేదికలకు వీలైనంత దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు, గురువులకు దగ్గరగా ఉండాలని హితవు పలికారు. అనుభవజ్ఞుల నుంచి జీవిత విశేషాలను తెలుసుకోవాలని, సరైన మార్గంలో పయనించాలని సూచించారు. ఎన్.సి.సి., ఎన్.ఎస్.ఎస్., యువజన సంఘాల్లో యువత భాగస్వామ్యం కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. డ్రగ్స్ కు, ఇతర చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని చెప్పారు. యువజనోత్సవాల్లో పాల్గొన్న యువతీ, యువకులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ అన్ని పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచాలని ఆకాంక్షించారు. యువజనోత్సవాల సందర్భంగా స్థానిక సంగీత మహారాజ సంగీత కళాశాలలో సెట్విజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో వివిధ కళాశాలల నుంచి వచ్చిన యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తం 33 రకాల అంశాల్లో పోటీలు నిర్వ హించగా జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రయివేటు కళాశాల నుంచి సుమారు 450 మంది యువతీ, యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. కార్యక్రమంలో సెట్విజ్ సీఈవో రామానందం, మహారాజ సంగీత కళాశాల ప్రిన్సిపాల్ ప్రసన్న కుమారి, గురుకుల పాఠశాలల జిల్లా కో-ఆర్డినేటర్ చంద్రావతి, స్పార్క్ సొసైటీ నిర్వాహ కురాలు భవాని, మహారాజ కళాశాల ప్రిన్సిపాల్ డా. సాంబశివరావు, లెండి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ హరిబాబు, ఇతర కళాశాలల ప్రిన్సిపాళ్లు అధ్యాపకులు, అధిక సంఖ్యలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఫలించిన ఎమ్మెల్యే బడ్డుకొండ కృషి
విజయనగరం రెవెన్యూ డివిజన్ లోకి నెల్లిమర్ల

విశాలాంధ్ర-నెల్లిమర్ల: ఎట్టకేలకు ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు కృషి ఫలించింది. నెల్లిమర్ల మండలాన్ని విజయనగరం రెవెన్యూ డివిజన్ లో చేర్చుతూ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. నెల్లిమర్ల మండలం చీపురుపల్లి రెవెన్యూ డివిజన్ లో ఉండగా దూరం కావడంతో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా నెల్లిమర్ల మండలాన్ని విజయనగరం రెవెన్యూ డివిజన్ లో కలుపుతూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు. దీంతో నెల్లిమర్ల మండల వాసులు ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పల నాయుడుకి ధన్యవాదాలు తెలియజేశారు.

నిమ్మలపాడు డీలర్ ను సస్పెండ్ చేయాలి
సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ డిమాండ్

విశాలాంధ్ర-బొబ్బిలి : మండల పరిధిలో గల సి హెచ్ బొడ్డవలస పంచాయతీ లో ఉన్న గిరిజన గ్రామాలైన చెల్లువలస నిమ్మలపాడు పెద్ద శివుడి గుడ్డవలస చిన్న శివుడు గుడ్వలస కొత్తమూలవలస గ్రామాలకు చెందిన గిరిజనులకు ప్రభుత్వం ఇస్తున్నటువంటి బియ్యాన్ని లబ్ధిదారులకు ఇవ్వకుండా బ్లాక్ మార్కెట్లుకు తరలిస్తున్న డీలర్‌పై సమగ్ర దర్యాప్తు నిర్వహించి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం తహసిల్దార్ కార్యాలయం వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి మాట్లాడుతూ లబ్ధిదారుల నుండి వేలి ముద్రలు వేయించుకుని లబ్ధిదారులకు రేషన్ సరుకులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న డీలర్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని గిరిజనులకు అన్యాయం జరుగుతున్నా ఇదే సమస్యపై గతంలో కూడా సివిల్ సప్లై డిటి కి తెలియజేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు .రెవెన్యూ యంత్రాంగం నిర్లక్ష్యం కారణంగానే గిరిజనులకు ఇలాంటి సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు ఇకనైనా రెవెన్యూ యంత్రం కళ్ళు తెరిచి గిరిజన గ్రామాల్లో బియ్యం ఎంతవరకు లబ్ధిదారులకు చేరుతున్నయో లేదో పరివేక్షించేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఇస్తున్న ఫ్రీ బియ్యాన్ని కూడా ఇదే డీలర్ చాలా అవకతవకులకు పాల్పడ్డారని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల పార్టీ కార్యదర్శి తాడంగి ఎండు దొర. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న సహాయ కార్యదర్శి రాకోట్ నాగమ్మ, సిపిఐ మండల నాయకులు కే జై రావు, ముత్యాలు, శ్రీను, కృష్ణ

ఆటోను ఢీ కొట్టిన అంబులెన్స్
- పదిమందికి గాయాలు -ముగ్గురిపరిస్థితి విషమం

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: కేఎల్ పురం రైల్వే బ్రిడ్జి సమీపంలో గురువారం ఉదయం ఆటోను వెనుక నుండి వస్తున్న ప్రైవేట్ అంబులెన్స్ ఢీ కొట్టిన సంఘటనలో పదిమంది గాయపడ్డారు. బొండపల్లి మండలం గొట్లాం గ్రామానికి చెందిన మజ్జి సూర్య నారాయణ, దొంతల జమ్మన్న,గెద్ద రమణ, చిల్ల శ్రీను, అలమండ రమణ, సాసిబిల్లి అప్పారావు, కోరాడ అచ్చిరాజు, మీసాల నారాయణరావు, బొబ్బిలికి చెందిన మాడిస చైతన్య తో పాటు అంబటివలస గ్రామానికి చెందిన పీతల రాంబాబు గుడ్ షెడ్ రైల్వే వ్యాగిన్ కళాసీ పనులకు వెళుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. విశాఖ నుంచి జైపూర్ వెళ్లిన ఒక ప్రైవేట్ అంబులెన్స్ తిరిగి విశాఖ వస్తున్న సమయంలో వెనుక నుంచి ఆటోను ఢీ కొట్టడంతో వీరంతా గాయపడ్డారు. గాయపడ్డ క్షతగాత్రులను చికిత్స కోసం అదే అంబులెన్స్లో జిల్లా సర్వజన ఆసుపత్రికి తరలించారు. వీరిలో సాసబిల్లి అప్పారావు, కోరాడ అచ్చిరాజు, మీసాల నారాయణరావుల పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుమల మేడికవర్ ఆసుపత్రికి తరలించారు. ఒకటవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

తెగుళ్ళ బారిన వరిచేను.. ఆవేదనలో రైతన్న

విశాలాంధ్ర-జామి: ఇటీవల కురిసిన వర్షాల కారణంగా వరి చేనుకు పలు రకాల దోమ కాట్లు, తెగుళ్ళు వస్తుండడంతో రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. తెగుళ్ళు వస్తాయని తగిన విదంగా మందులు జల్లు కోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన విదంగా మందులు జల్లినా ఫలితం లేకపోతోందని పలువురు రైతులు వాపోతున్నారు. జామికి చెందిన నెక్కలి సత్యనారాయన అనేరైతు తన రెండు ఎకరాల పొలంలో 1121 రకం వ్యవసాయశాఖ సూచన మేరకు వేసానని, ఇప్పటికి రూ.60వేలు ఖర్చు చేసానని తెలిపారు. కానీ దోమకాటుకు గురై పంట పూర్తిగా నాశనమయ్యిందని అన్నారు. రెండుసార్లు మందులు పిచికారీ చేసినా ఎటువంటి ఉపయోగం లేదని, మందులు కూడా పనిచేయడం లేదని వాపోయారు. తమకు ఇష్టం లేకపోయినా 1121 రకాన్ని వ్యవసాయశాఖ బలవంతంగా అంటగ ట్టిందని అన్నారు. ఇప్పుడు పంట పోవడంతో నష్టం వచ్చిందన్నారు.

మందులు సక్రమంగా పిచికారీ చేయాలి : ఏఓ

దోమపోటు తగిన చేనుకు తాము సూచించిన విదంగా మందులను జల్లాలని, అలాగే కొన్ని సమయాలలో మాత్రమే పిచికారీ చేయాలని ఎవో కిరణ్‌కుమార్ తెలిపారు. ప్రతీ మొక్కకు మొదలకు మందు తగిలేలా జల్లాలని సూచిస్తున్నామని ఈవిదంగా జల్లితే ఎటువంటి నష్టం ఉండదని తెలిపారు. మండలంలో 1121 రకంకు ఎక్కడా పంట నష్టం జరిగినట్లుగా తమ దృష్టికి రాలేదని తెలిపారు. స్వర్ణ, సాంబ రకాలకు కొద్ది ప్రాంతాలలో నష్టం జరిగిందని అన్నారు.

విజయ రామపురంలో భారీ అగ్నిప్రమాదం

విశాలాంధ్ర-గరివిడి: గరివిడి మండలంలోని విపి రేగ పంచాయతీ పరిధి విజయరాంపురం గ్రామంలో అగ్నిప్రమాదం సంభవించింది ఒక పురి ఇల్లు పది పశువుల శాలలు దగ్ధమయ్యాయి. స్థానికుల వివరాలమేరకు గ్రామంలో మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో ఈ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. చిన్న పిల్లలు వేసిన మంట కారణంగా ఈ అగ్నిప్రమాదం సంభవించిఉంటుందని స్థానికులు చెప్తున్నారు. ఈ ప్రమాదంలో గ్రామానికి చెందిన పాసి పైడమ్మ ఇల్లు పూర్తిగా కాలిపోయింది. ఇంటిలో ఎవరు లేకపోవడంతో ఇంటిలో ఉన్న నిత్యవసర సరుకులు వంట పాత్రలో పూర్తిగా కాలిపోయాయి. రూ 50 వేల పైబడి నష్టం జరిగిందని చెప్తున్నారు. అలాగే ఎలకల తవుడు, దుక్క సన్యాసి, దుక్క గంగులు, దుక్క సత్యం, పాసి తమ్మన్న, పాసి తవుడు,నక్క రామ స్వామి,నక్క బంగరీ, బమ్మిడి జోగినాయుడు, బమ్మిడి అప్పన్నలకు చెందిన పశువుల శాలలు దగ్ధమయ్యాయి. పశువుల శాలలో ఉండే సైకిలు, ఎడ్ల బండ్లు కూడా కాలిపోయవని స్థానికులు చెప్తున్నారు. ఈ పశువుల శాల నష్టం అంతా కలిసి మూడు లక్షల 50 వేల వరకు ఉంటుందని స్థానికులు చెప్తున్నారు. అగ్నిమాపక శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు.అగ్ని ప్రమాదం జరగటంతో రెవెన్యూ అధికారులు పంచాయతీ సెక్రెటరీ వివరాలను నమోదు చేసుకున్నారు.

వచ్చే ఏడాది మార్చి లోగా రోడ్లన్నీ పూర్తి : ఎమ్మెల్యే అప్పల నరసయ్య

విశాలాంధ్ర-గజపతినగరం: నియోజకవర్గ కేంద్రమైన గజపతినగరం బి2 సచివాలయం పరిధిలో గల గణేష్ కోవెల జంక్షన్ నుండి సిమెంట్ రోడ్డు పొట్ట వారి వీధి తానా వీధి ఎగువ కుమ్మర వీధి కోవెల వీధి లలో గురువారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. పలు వీధిలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు ఎమ్మెల్యే అప్పల నరసయ్య వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యాల నాయుడు, ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక, గజపతినగరం సర్పంచ్ నరవ కొండమ్మ, ఉప సర్పంచ్ కర్రి రామనాయుడు, ఎంపీటీసీలు కళావతి, శ్రీదేవి, వైసీపీ నాయకులు బెల్లాన త్రినాధ రావు, పల్లి సంజీవరావు, కర్రి నానాజీ, కరణం ఆదినారాయణ, అధికారులు ఎంపీడీవో కొవ్వాడ కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

అంతర్జాతీయ డాన్స్ ఫెస్టివల్ లో నితీష్ రాజ్‌కు వెండి పతకం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పట్టణానికి చెందిన విద్యార్థి మచ్చు రాయప్ప నితీష్ రాజ్ కు పట్టాయాలో జరిగిన అంతర్జాతీయ డాన్స్ ఫెస్టివల్ లో (ద్వితీయ స్థానం) వెండి పతకం లభించింది. ఈ మేరకు స్థానిక డాన్స్ అకాడమీ నిర్వాహకుడు మున్నా గురువారం విడుదల చేసిన ప్రకటనలో పట్టాయా ఇంటర్నేషనల్ ట్రెడిషనల్ సెంటర్ వేదికపై ఈనెల 8 నుండి రెండు రోజుల పాటు పదన్యాస్ ఎంటర్టైన్మెంట్ సంస్థ నిర్వహించిన అంతర్జాతీయ డాన్స్ ఛాంపియన్షిప్ పోటీలో నితీష్ రాజు వెండి పతకం కైవసం చేసుకున్నట్లు తెలిపారు. డాన్స్ తో పాటు మోడలింగ్ లో కూడా రాణించిన నితీష్ రాజ్ కు సంస్థ వ్యవస్థాపకుడు సమ్మెట్ట, న్యాయ నిర్ణేతలు ర్యాయల్ వారిండని, కుమార శర్మ వెండి పతకాన్ని బహుకరించారనట్లు తెలిపారు. గత సంవత్సరం ఇదే వేదికపై కాంశ్య పతకం సాధించగా ఈసారి మాస్టర్ నితీష్ రాజ్ కు వెండి పథకం లభించడం విశేషమని పేర్కొన్నారు. నితీష్ రాజ్ కు వెండి పతకం లభించడం పట్ల పట్టణంలోని పలు డేన్స్ గ్రూపుల తోపాటు నితీష్ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

మోడీ గో బ్యాక్ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి
సిపిఐ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్

విశాలాంధ్ర-బొబ్బిలి : నవంబర్ 11 12 తేదీల్లో మోడీ విశాఖ వస్తున్న సందర్భంగా ప్రజా సంఘాలు వామపక్ష పార్టీలు చేపడు తున్న మోడీ గో బ్యాక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్ కోరారు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్నివిధాల మోసం చేసి విభజన హామీలు అమలు చేయకుండా విశాఖపట్నం రైల్వే జోన్ ఇవ్వకుండా వెనుకబడిన ఉత్తరాంధ్ర రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వకుండా పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టు గా గుర్తించి నిధులకుండా ఉత్తరాంధ్ర కు ఉపాధిని చూపించే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని అమ్మేసిన మోడీ సిగ్గు లేకుండా ఈ ముఖం పెట్టుకొని విశాఖపట్నం వస్తున్నారని అన్నారు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంవత్సరాల తరబడి పోరాటం జరుగుతుంటే ఒక్కరోజు కూడా నోరు మెదపని మోడీ విశాఖ వస్తున్నారంటే ఎగబడి ఏర్పాట్లు చేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ఆంధ్ర ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని తెలిపారు మోడీ గో బ్యాక్ కార్యక్రమం లో ప్రజలు కార్మికులు యువకులు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట అప్పన్న, సిపిఐ నాయకులు ఆర్ నాగమ్మ, జి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికుల నిరసన
ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పురం అప్పారావు

విశాలాంధ్ర - గంట్యాడ : మండలంలోని బోనంగి జంక్షన్లో గురువారం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పురం అప్పారావుతో కలసి ఆటో కార్మికులు తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ మానవహారం చేసి నినాదాలు చేశారు. వాహనాలు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది ఈ సందర్భంగా పురం అప్పారావు మాట్లాడుతూ 21 జీవో రద్దు చేయాలని పెండింగ్ పోలీస్ ఈ చలానాలను రద్దు చేయాలని రోడ్ టాక్స్ గ్రీన్ టాక్స్ లేకుండా ప్రభుత్వము చూడాలని వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి పింఛన్ సౌకర్యం కార్మికులకు కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆటో కార్మిక నాయకులుహెచ్ వి రమణ ప్రెసిడెంట్ జెకె నాయుడు వైస్ ప్రెసిడెంట్ జి నాగరాజు ఆర్.బి నాయుడు ఎస్ కిషోర్ ఆర్ వి ఎస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

చాకిరేవు చెరువు ఆక్రమణదారులకు రెవెన్యూ నోటీసులు

విశాలాంధ్ర-జామి: మండలంలోని భీమసింగిలో చాలాకాలంగా చాకిరేవు చెరువు గట్టును ఆక్రమించుకొని ఉన్న దుఖాణాలను తొలగించేందుకు రెవెన్యూ సన్నాహం చేస్తుంది. అందులో భాగంగా గురువారం సాయంత్రం చెరువుగట్టు పై ఉన్న 14 దుకాణాలకు నోటీసులను అందజేసింది. స్థానిక భీమసింగి ఇన్చార్జి వీఆర్వో సాయిరాం నోటీసులను దుకాణదారులకు అందజేశారు. కొంతమంది అందుబాటులో లేకపోవడంతో వారి దుకాణాలకు నోటీసులను వీఆర్ఏల సహకారంతో అంటించడం జరిగింది.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి
ఐటీడీఏ పీవో విష్ణుచరణ్

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని ఐటిడిఏ పీవో విష్ణు చరణ్ అన్నారు. గురువారం మండలంలోని కృష్ణ పల్లి గ్రామంలో జరుగుతున్న ఇండ్ల నిర్మాణాల పనులను పరిశీలించారు .త్వరగా ఇల్లులను పూర్తి చేయడానికి తగిన ఏర్పాట్లు చేయాలని లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని గృహనిర్మాణ శాఖ మండల ఇంజనీరింగ్ అధికారి డి చిరంజీవులకు సూచించారు. ఏదైనా సాంకేతిక లోపాలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లి పరిష్కరించాలని తెలిపారు లబ్ధిదారులకు సమస్యలు ఏవైనా నివృత్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వం సూచించిన లక్ష్యాలకు మేరకు నిర్మాణాలు చేపట్టాలని అదేవిధంగా నిర్మాణం జరిగిన ఇండ్లకు బిల్లులు అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం సచివాలయం సందర్శించి రికార్డులు వంటివి పరిశీలించి తగు సూచనలు సలహాలు అందించారు. ప్రజల నుండి వచ్చే వినతులను ఎప్పటి కప్పుడు పరిష్కరించే విధంగా చూడాలని సచివాలయం స్థాయిలో జరగనియడ్ల మండల స్థాయి, జిల్లా స్థాయికి వినతులను ఫార్వర్డ్ చేయాలని తెలి పారు. ప్రజలకు మెరు గైన సేవలు చేయడమే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు విధి నిర్వహణలో ఎటువంటి అలసత్వం వహించకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోన్ రామినాయుడు, పంచాయతీ సెక్రెటరీ ఎం అప్పలనాయుడు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు సహకరించాలి
కలెక్టర్ నిశాంత్ కుమార్



విశాలాంధ్ర-పార్వతీపురం/పార్వతీపురం టౌన్: ఖరీఫ్ సీజన్ లో రైతు నుండి ధాన్యం కొనుగోలుకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మిల్లర్లను కోరారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రైస్ మిల్లర్లు, అధికారులతో ధాన్యం కొనుగోలుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని రైతులకు సమస్యలు తలెత్తకుండా ధాన్యం కొనుగోలుకు చర్యలు చేపట్టాలన్నారు. గోనె సంచులు (గన్ని బ్యాగులు), రవాణా చార్జీలు విషయంలో సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో పది లక్షల గన్నీ బ్యాగులు సిద్ధంగా ఉన్నందున రైతు భరోసా కేంద్రాలకు సరఫరా చేయాలని అధికారులకు ఆదేశించారు. రైస్ మిల్లర్లకు నిర్దేశించిన లక్ష్యం మేరకు గన్నీ బ్యాగుల సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వం రైతులు గన్నీ బ్యాగులు ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించిందన్నారు. రైతులు పండించిన ఏ ఒక్క ధాన్యం గింజ పక్క జిల్లాలకు తరలిపోకుండా ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. రెవెన్యూ, పౌరసరఫరాల అధికారులు, రైస్ మిల్లర్లు సమన్వయంతో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలన్నారు. గత ఏడాది ధాన్యం కొనుగోలులో గన్ని బ్యాగులకు సంబంధించిన బకాయిలు చెల్లించాలని జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు కొత్త కోట రమేష్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా త్వరలోనే చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. 2019- 20 సంవత్సరం రవాణా ఛార్జీలు ప్రకారం చెల్లిస్తే లారీ ట్రాన్స్పోర్ట్ కు గిట్టుబాటుకాదని వాసు ట్రాన్స్‌పోర్ట్ యజమాని తెల పగా ఇతర జిల్లాల్లో లారీ రవాణా ఛార్జీలు ఎంత మేరకు చెల్లిస్తున్నది పరిశీ లించాలని జిల్లా రవాణా శాఖ అధికారి ఎమ్.శశి కుమార్ ను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎమ్.దేవుల నాయక్, జిల్లా వ్యవసాయ వాణిజ్య మార్కెటింగ్ అధికారి ఎల్.అశోక్ కుమార్, రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ తో భవన నిర్మాణ కార్మికునికి గాయాలు

విశాలాంధ్ర-బెలగాం: విద్యుత్ షాక్‌తో భవన నిర్మాణ కార్మికుడికి గాయాలైన సంఘటన బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. పార్వతీపురం ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జియమ్మవలస మండలం పెద బుడ్డిడి గ్రామానికి చెందిన గంధం గణేష్ తాపీ పని చేస్తూ జీవిస్తున్నాడు. తన గ్రామంలో ఎస్సీ వీధిలో రమణ ఇంటి స్లాబ్ పై కర్రి దుర్గారావు అనే మరో మేస్త్రీతో కలసి పిట్టగోడ కడుతుండగా ప్రమాదవశాత్తు గణేష్ చెయ్యి సమీపంలో ఉన్న విద్యుత్ తీగలకు తగిలింది. దీనితో విద్యుత్ షాక్‌కు గురై తీవ్ర కాలిన గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే 108 ద్వారా పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించారు. ఔట్‌పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.

చెల్లంనాయుడువలసలో 56మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ

విశాలాంధ్ర-సీతానగరం: పార్టీలకు అతీతంగా అర్హులైన నిరుపేదలకు ఇళ్ల పట్టాలు అందజేసినఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే అలజింగి జోగా రావు తెలిపారు. గురువారం మండలంలోని చెల్లం నాయుడు వలస గ్రామంలో 56మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతులమీదుగా ఇళ్ల పట్టాలు పంపిణీ చేసారు.ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయనమాట్లాడుతూ అర్హులైన వారికి పెద్దఎత్తున సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని చెప్పారు. ఈకార్యక్రమంలో దాన్యాన్ని దళారుల ప్రమేయం లేకుండా నేరుగా రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కృష్ణ మహేశ్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ షేక్ ఇబ్రహీం, ఈఓపిఆర్డీ వర్మ, ఆర్ డబ్ల్యు ఎస్ జేఈ పవన్‌కుమార్ తోపాటు మండల, గ్రామప్రజాప్రతినిధులు, వైసీపీనేతలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. గతంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం సందర్భంగా ఈగ్రామంలో జరిగిన సంఘటనలు దృష్ట్యా పెద్దఎత్తున పోలీసు బందోబస్తును ఏర్పాటుచేశారు. ఎస్ఐ నీలకంఠం అధ్వర్యంలో కార్యక్రమం ప్రారంభంనుంచి ముగింపువరకు నిశితంగా పరిశీలించారు.

గజరాజుల ప్రమాదం లేకుండా అప్రమత్త చర్యలు

విశాలాంధ్ర పార్వతీపురం టౌన్: గజరాజుల వల్ల ప్రజలకు ఎటువంటి ప్రమాదం లేకుండా అప్రమత్త చర్యలు తీసుకుంటున్నామని అటవీ పరిధి అధికారి పి.త్రినాథరావు తెలిపారు. ఏనుగులు సంచరిస్తున్న పరిసర గ్రామాల్లో ముందుగానే దండోరా వేయించి ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. అటవీ సిబ్బంది, ఎలిఫెంట్ ట్రాకర్స్, బేస్ కేంప్ వాచర్లు ఒక గ్రూప్ గా ఏర్పడి ప్రజలకు ఎటువంటి నష్టం జరగకుండా అప్రమత్తం చేస్తున్నామని తెలిపారు. గజరాజులతో గండం శీర్షికన ఒక దిన పత్రికలో ప్రచురితమైన వార్తకు త్రినాథ రావు స్పందిస్తూ పార్వతీపురం పరిధిలో పంట నష్ట పోయిన 2,434 మంది రైతులకు రూ.1,58,55,630 లను నష్టపరిహారం అందజేసామని అన్నారు. 251 మంది రైతులకు చెల్లించాల్సిన రూ.1,99,08,200 నిధులు విడుదలైన వెంటనే చెల్లిస్తామని వివరించారు. గజరాజుల దాడిలో గాయాలపాలైన 5 మందికి రూ. 3,85,852 లను, మరణించిన 5 మందికి రూ. 20 లక్షలు చెల్లించామని, ఇంకో రూ.5 లక్షలు చెల్లించాల్సి ఉందని అన్నారు. దాడిలో మరణించిన 8 ఆవులు, దూడలకు రూ.1.25 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందని, త్వరలోనే వాటిని బాధితులకు చెల్లిస్తామని తెలిపారు. బలిజపేట మండలం మిర్తివలస గ్రామంలో రెండు ఆవులు మృతి చెందాయని వాటి విలువ రూ.91 వేలుగా పశుసంర్ధక వైద్యులు నిర్ధరించారని, నివేదిక సమర్పించడం జరిగిందని ప్రకటనలో వివరించారు.

లారీ ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలు
-రెండు ఎద్దులు మృతి -ఒక ఎద్దుకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-బెలగాం: లారీ ఢీకొనడంతో ముగ్గురు గాయపడగా, రెండు ఎద్దులు మృతి, ఒక ఎద్దుకు తీవ్ర గాయాలైన సంఘటన గురువారం వేకువజామున చోటుచేసుకుంది. పార్వతీపురం ఔట్ పోస్టు పోలీసుల వివరాలివి. పార్వతీపురం మండలం కారాడ వలస గ్రామానికి చెందిన పిన్నింటి సాంబయ్య, అదే గ్రామానికి దొగ్గ తిరుపతి, దొగ్గ రమేష్ లతో కలసి నాటుబండ్లను తోలుకొని సీతానగరం నదిలో ఇసుకను తీసుకొని రావడానికి వెళుతుండగా సీతానగరం మండలం మరిపివలస గ్రామానికి సమీపంలో ఉన్న కోనేరు ముందు బొబ్బిలి వైపు నుండి పార్వతీపురం వస్తున్న లారీ ఎదురుగా ఢీకొట్టింది. ఈసంఘటనలో సాంబయ్య, తిరుపతి, రమేష్ లు రోడ్డుపై తుళ్ళిపడడంతో ముగ్గురకు తీవ్ర గాయాలయ్యాయి, రెండు ఎద్దులు అక్కడికక్కడే మృతి చెందగా, ఒక ఎద్దుకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే ముగ్గురిని 108 ద్వారా పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.

గడప గడప 100 రోజులు పూర్తిచేసుకొని ముందుకు దూసుకుపోతున్న డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర-మక్కువ: మన్యం జిల్లా పార్వతీపురం మక్కువ మండలం వెంకట భైరపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం వంద రోజులు పూర్తి చేసుకుని విజయవంతంగా డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర ముందుకు దూసుకుపోతున్నారు. ఈ సందర్భంగా గురువారం వెంకట భైరపురం గ్రామంలో వంద రోజులు కేక్ కటింగ్ జనాల్లోకి వెళ్లి జనాల్లో మమేకమై అందరితో కలిసి వారి కష్టాలు తెలుసుకొని పెన్షన్లు ఇల్లు వాటి సమస్యలపై వెంటనే పరిష్కారాన్ని చూపించిన డిప్యూటీ సీఎం జగనన్న నవరత్నాలు పథకాలు అందరికి సక్రమంగా అందుతున్నదీ లేనిదీ ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో మామిడి శ్రీనివాసరావు ఎంపీ టీసీ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు రంగనాయుడు ఎంపీటీసీలు జడ్పీటీసీలు సర్పంచులు సచివాల సిబ్బంది ఎంపీడీవో ఎమ్మార్వో సిబ్బంది పోలీస్ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు

పాము కాటుకు మహిళ అస్వస్థత

విశాలాంధ్ర-బెలగాం: పాము కాటుకు ఓ మహిళ అస్వస్థతకు గురైన సంఘటన గురువారం ఉదయం చోటుచేసుకుంది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలివి.. కొమరాడ మండలం శివిని గ్రామానికి చెందిన అధికారి నీలవేణి వ్యవసాయ కూలీగా పనిచేస్తుంది. గురువారం ఉదయం పొలంలో వరిదిబ్బలు కూలి పనిచేస్తుండగా ఎటునుంచి వచ్చిందో ఓ పాము ఆమెను కాటు వేసింది. దీంతో ఆమె అస్వస్థతకు గురైంది. గమనించిన స్థానికులు వెంటనే ఆటోలో పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం నిమిత్తం విశాఖపట్నం రిఫర్ చేశారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.

కుటుంబ కలహాలతో వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర-బెలగాం: కుటుంబ కలహాలతో వ్యక్తికి గాయాలైన సంఘటన గురువారం ఉదయం చోటు చేసుకుంది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్‌పోస్టు పోలీసుల వివరాలివి. గరుగుబిల్లి మండలం నాగూరు గ్రామానికి చెందిన రెడ్డి రాము అక్క సుగుణను వంగర మండలం వివి పేట గ్రామానికి చెందిన పాలక వినోద్ తో 8సం.క్రితం వివాహం జరిగింది. ఇద్దరు పిల్లలు. వినోద్ ఎప్పుడు మద్యం తాగి అర్ధరాత్రి వచ్చి భార్యను వేధించేవాడు. రాము బుధవారం అక్క సుగుణ ఇంటికి వెళ్ళి చూసి పరిస్థితి అర్థం చేసుకుని, అక్కడే ఉండి గురువారం ఉదయం బావ వినోద్ కు మద్యం మత్తు వదలి తెలివిలోకి రాగా ఎందుకు బావా ఇలా ప్రవర్తిస్తున్నావని అడిగాడు. నువ్వు ఎవడివి ముందు ఇంటి నుండి బయటకు పొమ్మని నానా దుర్భాషలాడి చెయ్యి చేసుకున్నాడు. నీవు తీరుమార్చు కోకపోతే పోలీసు కేసు పెడతానని బెదిరించడంతో అతడిపై బావ దుడ్డుకర్రతో తలపై కొట్టాడు. ఈ సంఘటనలో రాముకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే 108 ద్వారా పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స అందించారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.

జలజీవన్ మిషన్ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని అంటిపేట గ్రామంలో 61లక్షల రూపాయలతో ఏర్పాటుచేయనున్న ఇంటింటికీ కుళాయిల పనులకు శంకుస్థాపన, చెల్లంనాయుడువలస గ్రామ పంచాయితీలో స్వజల్ గ్రాంటు, జలజీవన్ మిషన్ ద్వారా రూ.65 లక్షలతో నిర్మించిన ఇంటింటికీ కుళాయిలను ఎమ్మెల్యే అలజింగి జోగారావు గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. రైతుల దాన్యాన్ని దళారుల ప్రమేయం లేకుండా నేరుగా రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ కృష్ణ మహేశ్ రెడ్డి, ఈఓపిఆర్డీ వర్మ, ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ పవన్ కుమార్‌తోపాటు మండల, గ్రామ ప్రజాప్రతినిధులు, వైసీపీ నేతలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మీపురంలోని పంపుహౌసును పరిశీలించిన ఎంపిడిఒ

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని లక్ష్మిపురం గ్రామ పంచాయతీలోని పంపు హౌసుని ఎంపిడిఓ కృష్ణ మహేశ్ రెడ్డి, ఈఓపిఆర్డీ వర్మలు గురువారం సందర్శించారు ఇటీవల ఒక గ్యాస్ బండనుండి క్లోరిన్ గ్యాస్ లీకయిన కారణాన్ని పరిశీలించి వాటిని ఆర్ డబ్ల్యు ఎస్ జేఈ పవన్ కుమార్ నివాటిని సురక్షితంగా గ్యాస్ లీకేజీ లేకుండా చేయవలసినదిగా కోరారు. అనంతరం గ్రామ సచివాలయంను సందర్శించి రికార్డు లుపరిశీలించి ప్రతీవలంటీరు తమకు సంబంధించిన గృహాలనుండి డేటాను సేకరించి సచివాలయం కంప్యూటర్లలో క్రోడీకరించి వుంచవలసినదిగా ఆదేశించారు. సమయపాలన పాటిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైనలబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

వార్డు సచివాలయ సిబ్బంది విధులు సక్రమంగా నిర్వర్తించాలి

మున్సిపల్ కమిషనర్

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణ వార్డు సచివాలయ సిబ్బంది విధులు సక్రమంగా నిర్వర్తించాలని విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ యస్. శ్రీనివాసరావు హెచ్చరించారు.గురువారం మున్సిపల్ కమిషనర్ అవుట్డోర్ విధుల్లో భాగంగా పర్యావరణ ఇంజనీరు, వార్డు శానిటేషన్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో గొల్లపల్లి దాడి తల్లి కాలనీ, కృష్ణాపురం డంపింగ్ రోడ్డు ఏరియా మరియు వైయస్సార్ విగ్రహం ఏరియాలో పర్యటించారు. దాడి తల్లి కాలనీలో ప్రతిరోజు పారిశుధ్య కార్మికులు వస్తున్నది లేనిది ఎక్కడైనా నీరు నిలిచిపోయి ఉన్నదా కాలువల సరిగ్గా పూడికలు తొలగిస్తున్నారా..? అన్న విషయాలను అక్కడ ఉన్న ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కృష్ణాపురం డంపింగ్ రోడ్డు ఏరియాలో ఇటీవలి లెగసి వేస్ట్ ను తొలగించుటకు ఒప్పందం కుదుర్చుకున్న తరుణ్ అసోసియేట్స్ సంస్థ పనిని ప్రారంభించింది లేనిదే పరిశీలించారు. వైయస్సార్ విగ్రహం వద్ద ఉన్న స్క్రాప్ షాపులో ఉన్న స్క్రాప్ ను ఎప్పటికప్పుడు తొలగించాలని దుకాణ యజమానికి ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగేలా స్క్రాప్ ను వేసినట్లయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బొబ్బిలి బలిజిపేట రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా నూతనంగా నిర్మించిన కాలువలను పరిశీలించి అవుట్ ఫ్లో సక్రమంగా నిర్మించిందీ లేనిదీ పరిశీలించారు.

రైతులు ఫ్లోరీకల్చర్ లో గులాబి తోటలు వేసుకోవాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: రైతులు ఫ్లోరీకల్చర్‌లో గులాబీ తోటలు వేసుకోవాలని డ్వామా పీడీ జి ఉమా పరమేశ్వరి అన్నారు. మండలంలోని కొండ వెల గాడలో ఏర్పాటుచేసిన నర్సరీని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడారు. ఫ్లోరికల్చర్‌తో గులాబీ తోటలు వేసుకుని జీవనో పాధి పొందాలని సూచించించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎపిఓ అరుణ కుమారి, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దేశ భవిష్యత్‌ను నిర్దేశించేది ఓటు

అవగాహనలో తహశీల్దార్ హేమంత్‌కుమార్

విశాలాంధ్ర-జామి: ఓటు అనే ఆయుధంతో దేశ భవిష్యత్‌ను తీర్చి దిద్దికునే అవకాశం మన దేశంలో ఉందని తహశీల్దార్ జి. హేమంత్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని భీమసింగిలో బాలాజీ కళాశాల విద్యార్థులతో కలిసి ఓటరు నమోదు అవగాహనా ర్యాలీని నిర్వహించారు. కళాశాలనుంచి భీమ సింగి జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం నాలుగు రోడ్ల కూడలిలో మానవ హారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న తహశీల్దార్ యువతను ఉద్దేశించి మాట్లాడారు. అర్హులైన ప్రతీ ఒక్కరు 18 ఏళ్ళునిండిన వెంటనే ఓటు హక్కును పొందాలన్నారు. ఓటు అనేది రాజ్యాంగం మనకిచ్చిన ఓవరంగా భావించాలన్నారు. స్థానిక సంస్థలనుంచి దేశ ప్రధాని వరకు ఓటు ద్వారానే మనం ఎన్నుకునేలా మన రాజ్యాంగం ఏర్పాటు చేయబడిందన్నారు. ప్రలోభాలకు లొంగకుండా ఓటుహక్కును సద్వినియోగపర్చుకోవాలన్నారు. అందుకు నేటి యువత తగిన సన్మార్గంలో నడుచుకోవాలని, దేశ భవిష్యత్‌ను తగిన రీతిలో కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ ఉషారాణి, స్థానిక విఆర్‌వోలు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈ -సర్వీసెస్‌ను ఖచ్చితంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-తెర్లాం:మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఎస్.రామకృష్ణ గురువారం సచివాలయ నోడల్ అధికా రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వాహణాధి కారి వారు నిర్వహించిన వీడియో, టెలికాన్ఫరెన్స్ నందు చేసిన ఆదేశాలననుసరించి పలు సూచనలను చేసి ప్రతీ సచివాలయ నోడల్ అధికారి సచివాలయ పరిధిలో నిర్వహిస్తున్న ఈ-సర్వీసెస్ ఖచ్చితంగా నిర్వహించాలని, బయోమెట్రిక్ శతశాతం ఉండేటట్లు చర్యలని తీసుకోవాలని, స్పందన గ్రీవెన్స్ లను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, డిసెంబర్ 21 నాటికి జగనన్న హౌసింగ్ కాలనీలో నిర్మిస్తున్న నిర్మాణాలు పూర్తిచేసి సామూహిక గృహప్రవేశాలకు సిద్ధపరచాలని, సచివాలయంలను నిత్యపర్యవేక్షణ చేయాలని సూచించారు.

రాష్ట్రస్థాయి క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ రఘురాజు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: విజయనగరం జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ క్రీడాకారులకు ఎమ్మెల్సీ, జిల్లా మాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇందుకూరి రఘురాజు బొడ్డవరలోని ఆయన స్వగృహంలో రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలలో జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న 50 మంది క్రీడాకారులకు తనసొంత ఖర్చుతో క్రీడాదుస్తులను గురువారం పంపిణీ చేశారు. ఈ మాస్టర్స్ అథ్లెటిక్స్ క్రీడాకారులు ఈనెల 12, 13 తేదీల్లో విశాఖ పట్నం స్టీల్ ప్లాంట్ ఉక్కు స్టేడియంలో జరగబోవు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు. ఈ సందర్భంగా రఘురాజు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లాకు అత్యధిక పతకాలు సాధించి, విజేతలుగా నిలిచి జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని కోరారు. అలాగే ఆల్రౌండ్ ఛాంపియన్షిప్ సాధించి విజేతలుగా రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసోషియేషన్ కార్యదర్శి ఎమ్.ఎస్.ఎన్ మూర్తి, త్రినాథరావు, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు, కుమార్, మూర్తి, పైడిరాజు, క్రీడాకారులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణను ప్రతి విద్యార్థి సామాజిక బాధ్యత

విశాలాంధ్ర -విజయనగరంటౌన్: పర్యావరణ పరిరక్షణను ప్రతి విద్యార్థి సామాజిక బాధ్యతగా భావించి ఒక మొక్క నాటి సంరక్షించాలని ప్రజా పిత బ్రహ్మ కుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం సేవాకేంద్రాల జిల్లా ఇన్చార్జి రాజయోగిని బికే అన్నపూర్ణ సూచించారు. కల్పతరువు కార్యక్రమంలో భాగంగా విజయనగరంలో ఎంఆర్‌పీజీ కళాశాలలో ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ బోర్డు ఫర్ కమ్యూనిటీ డెవలప్మెంట్ హైయర్ ఎడ్యుకేషన్, బ్రహ్మకుమారీస్ సంస్థ సంయుక్తంగా తలపెట్టిన కల్పతరువు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. పెద్దఎత్తున ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. మొక్కలు నాటి, సంరక్షించడం సామాజిక బాధ్యతగా విద్యార్థులు భావించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి ఎస్. వెంకటేష్, కళాశాల ప్రిన్సిపల్ ఎస్‌వీఎన్ లక్ష్మీనారాయణ, బ్రహ్మకుమారీస్ సంస్థ ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు ఉపయోగపడేలా ఉపాధి పనులు ఉండాలి

ఎంపీపీ హైమావతి

విశాలాంధ్ర-గంట్యాడ : ఉపాధి హామీ పనులు రైతులకు ఉపయోగపడేలా పనులు జరపాలని ఎంపీపీ పీరు బండి హైమావతి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లతో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ హాజరైనారు గ్రామాల వారిగా ఉపాధి పనులపై సమీక్షించారు ఉపాధి పనులకు సంబంధించిన రికార్డులు పక్కగా ఉండాలని సూచించారు ఈ సమావేశంలో పలువిషయాలపై సమీక్ష జరిపారు ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ సెల్అధ్యక్షులు జైహింద్ కుమార్ ఏపీడి శారదాదేవి ఇన్చార్జి ఎండిఓభానుజీరావు ఉపాధి హామీ ఏపీవో ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గిరిజన మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

పుట్టగొడుగుల పెంపక శిక్షణలో నాబార్డు డీజీఎం శ్రీనివాస్

విశాలాంధ్ర-తెర్లాం: మహిళలు గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని నాబార్డ్ డీజీఎం ఈ శ్రీనివాస్ అన్నారు. గురువారం స్థానిక ఎత్తికాన సమీపన గల దీక్ష మహిళా వెల్ఫేర్ సొసైటీ కార్యాలయంలో 30మంది మహిళలకు పుట్టగొడుగులు పెంపకంపై 15 రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. నాబార్డ్ సహకారంతో దీక్ష మహిళ వెల్ఫేర్ సొసైటీ నిర్వహిస్తున్న పుట్టగొడుగుల పెంపకానికి 15 రోజుల శిక్షణ కార్యక్రమం దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డీజీఎం శ్రీనివాస్ మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ కుటుంబానికి ఆర్థికంగా సహాయపడేందుకు ఇలాంటి సూక్ష్మశిక్షణలు శిక్షణలు చాలా అవసరమని శిక్షణ అనంతరము మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. విజయనగరం నాబార్డ్ డీడీఎం నాగార్జున మాట్లాడుతూ కుటుంబానికి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అంటే పుట్టగొడుగుల శిక్షణ కార్యక్రమం చాలా ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. శిక్షణ వలన మెలికలు తెలుసుకొని పుట్టగొడుగులు పెంపకం యొక్క విషయాలను క్షుణ్ణంగా శిక్షణ తీసుకొని వారి ఆర్థిక అభివృద్ధికి ఈ శిక్షణ చాలా ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. రిసోర్స్ పర్సన్స్ ఆదిత్య శ్రీనివాస్ మరియు వా గ్య దేవి శిక్షణ ఇస్తూ ఇలాంటి సూక్ష్మా శిక్షణలు మహిళలు తీసుకున్న తర్వాత వారి ఇంటి వద్దనే పుట్టగొడుగుల పెంపకాన్ని చేయొచ్చని వారు తెలిపారు. వీరు 30 మంది మహిళలకు సాంకేతిక పరిజ్ఞా నాన్ని మరియు పుట్టగొడుగుల పెంపకాన్ని సంబంధించి విషయాలను వారికి తెలిపారు. వెలుగు ఏపీఎం భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మహిళలు దీక్ష వారి ఇచ్చినటువంటి పుట్టగొడుగుల పెంపకం యొక్క శిక్షణ ఆర్థికంగా తోడ్పడుతుందని శిక్షణ అనంతరము బ్యాంకు వారితో మాట్లాడి రుణాలు ఇప్పించేందుకు దీక్ష మహిళల సొసైటీ వారు సహకరించడం జరుగుతుందని ఆమె తెలిపారు. దీక్ష మహిళా వెల్ఫేర్ సొసైటీ సీఈఓ ఎల్ శాంతి మాట్లాడుతూ నాబార్డ్ వారి ఇచ్చినటువంటి ఈ అవకాశాన్ని 30 మంది మహిళలు శిక్షణ ఉపయోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెంది కుటుంబానికి సహాయపడదానికి ఉపయోగపడుతుందని శాంతి తెలిపారు. 15 రోజుల శిక్షణను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని నాబార్డ్వారు ఇచ్చినటువంటి ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియం చేసుకోవాలని ఆమె కోరారు. దీక్ష మహిళ వెల్ఫేరు సొసైటీ వారు ఇచ్చినటువంటి పుట్టగొడుగుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరచుకోవాలని అగ్రికల్చర్ నాగేశర్మ అన్నారు. ఈ కార్యక్రమంలో అక్షయ ధరణి రైతు నేస్తం రైతుల జట్టు సీఈఓ లు సిబ్బందితోపాటు మహిళలు పాల్గొన్నారు.

హెచ్‌ఎం టి.కృష్ణారావుని సస్పెండ్ చేయాలి

- తక్షణం అరెస్టు చేసి కేసులు నమోదు చేయాలి
- లేకుంటే పెద్దఎత్తున ధర్నా
- రౌండ్ టేబుల్‌లో విద్యార్థి, గిరిజన సంఘాల డిమాండ్

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: కురుకుట్టి విద్యార్థునులపై హెచ్‌ఎం టి.కృష్ణారావు లైంగిక వేధింపుల సంఘటన జరిగి రెండు నెలలు గడుస్తున్న నేటికీ ఉన్నతాధికారులు సస్పెండ్ చేయకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తూ విద్యార్థి గిరిజన సంఘాల ఆధ్వర్యంలో గురువారం పార్వతీపురం స్థానిక గిరిజన సామాజిక భవనంలో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు డి పండు అధ్యక్షతన జరిపిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి రాజశేఖర్, మండల గర్ల్స్ కన్వీనర్ సిహెచ్ శిరీష, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.టి.నాయుడు, గిరిజన విద్యార్థి సంఘం నాయకులు సీతారాం, గిరిజన సంక్షేమ సంఘం నాయకులు పి రంజిత్, సాయి బాబా, గిరిజన సమైక్య సంఘం నాయకులు సీతారాం, గిరిజన యువజన సంఘం చిన్నారావు రైతుకూలీ సంఘం నాయకులు సీతారాం, కృష్ణ, ఏఐకేఎంఎస్ నాయకులు బొత్స నర్సింగరావు సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ సాలూరు మండలం, కురుకుట్టి గ్రామంలో ఉన్న గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులపై జరిగిన సంఘటన చాలా బాధాకరమని, లైంగిక వేధింపులకు పాల్పడిన కృష్ణారావును రాజకీయ నాయకుల అండదండలతో ఉన్నతాధికారులు కవచంలా కాపాడుతున్నారని విమర్శించారు. ఈ వైఖరి గిరిజన విద్యార్థినులపై తీవ్ర ప్రభావం చూపుతోందని వాపోయారు. ఇప్పటికే భయభ్రాంతులకు గురైన ఒక విద్యార్థి కూడా చదువు మానేసిన పరిస్థితి వాటిల్లిందని తెలిపారు. ఇదే తీరు కొనసాగితే భవిష్యత్తులో గిరిజన బాలికలు చదువుకు దూరమయ్యే పరిస్థితి ఎదురవుతుందని అన్నారు ఎస్ఎఫ్ఐ పర్యటనలో బయటపడ్డ ఈ సంఘటనను కప్పిపుచ్చుడానికి ఉన్నతాధికారులు అనేక ప్రయత్నాలు చేపట్టడం సిగ్గుచేటని మండిపడ్డారు. విద్యార్థి గిరిజన సంఘాలు విచారణ చేపట్టాలని కొన్నాళ్లపాటు డిమాండ్ చేపడుతుంటే నేటికి విచారణ చేపట్టి వారం రోజులు గడుస్తున్న కమిటీ నివేదికను బట్టబయలు చేయకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కృష్ణారావు, ఉన్నత అధికారులు విద్యార్థులపై ఎన్నో బెదిరింపులకు పాల్పడినప్పటికీ విద్యార్థులు వాస్తవాలను కమిటీ ముందు ప్రవేశపెట్టారని, సాక్షాధారాలు బలంగా ఉండబట్టే కృష్ణారావును ఎలాగైనా కాపాడాలనే ప్రయత్నంలో భాగంగానే నివేదికను విడుదల చేయకుండా అధికారులు కాలీయాపన చేస్తున్నారని అన్నారు. ఇది చాలా దుర్మార్గమని వెంటనే లైంగిక వేధింపులకు పాల్పడిన హెచ్‌ఎం టి కృష్ణారావును సస్పెండ్ చేయాలని, ఆర్డీవో సమక్షంలో చేపట్టిన విచారణ కమిటీ నివేదికను వెంటనే విడుదల చేయాలని, కృష్ణారావును అరెస్ట్ చేసి నిర్భయ దిశ పోక్స్ చట్టాల కింద కేసు నమోదు చేయాలని, ప్రతి బాలికల పాఠశాలలలో ప్రభుత్వం మహిళా రక్షణ కమిటీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సిహెచ్ సింహాచలం, కే భాస్కర్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ..

అవినీతిరహిత పరిపాలన సీఎం జగన్‌తోనే సాధ్యం. ఎంపీపీ మీసాలా

విశాలాంధ్ర-గరివిడి: మూడేళ్ల పాలనలో సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ సచివాలయ వాలంటీర్ల వ్యవస్థ ద్వారా అవినీతి రహిత పరిపాలన అందిస్తున్నారని మండల ఎంపీపీ మీసాల విశవేశ్వరావు పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం గరివిడి మండల మందిరవలస సచివాలయం కేంద్రం భాగంగా గదబవలస గ్రామ పంచాయతీ లో గదబవలస ఐతంవలస. చిన్నఐతంవలస గ్రామాల్లో నిర్వహించిన గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో ఎంపీపీ మీసాల విజయలక్ష్మి పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గున్ని ఎంపీపీ మీసాల విజయలక్ష్మి ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలపై అవగా హన కల్పించారు. ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ పనితీరుపై సంతృప్తిగా ఉన్నారా లేదా సంక్షేమ పథకాలు అందుతున్నాయా? లేదా తదితర అంశాలపై ఆరా తీశారు. సంక్షేమ పథకాలపై మహిళలు పేదలు అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజలందరూ రాబోయే ఎన్నికల్లో అండగా ఉండాలని కోరారు.ఇంటింటికి తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కరిం చడం సంతోషకరమని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గరివిడి మండల ఎంపీపీ మీసాల విజయలక్ష్మి. ఎక్స్.ఎ ఎం సి చేర్మెన్ మీసాల విశవేశ్వరావు.గదబవలస గ్రామం సర్పంచ్ యల్లాంటి లక్ష్మి. సత్యనారాయణ.వైస్ ప్రెసిడెంట్ చౌక్కాల శ్రీరాములు. మందిరవలస ఎంపీటీసీ పోలీస్ నాయుడు. ఎంపీడీఓ భాస్కర్ రావు, ఎంఇఓ రామారావు. ఎఇఓ సత్యనారాయణ. ఐసిడిఎస్ లక్ష్మి.వైస్ ఎంపీపీ వెంకట పతి గణపతి రాజు. వైస్ ఎంపీపీ గుడివాడ వెంకట శ్రీరాములనాయుడు. మాజీ ఎంపీపీ కొనిసి కృష్ణం నాయుడు.సొసటి ప్రసిడెంట్లు ఎడ్ల అప్పారావు. ఎలకల అప్పలనాయుడు. లెంక శ్రీరాములు,వేదుల్ల వలస సర్పంచ్ గుడివాడ తమ్మి నాయుడు, ఇంజనీర్ జగదీష్. అలాగే మండల అధికారులు.మండల వైద్య అధికారు లు. మండల సచివాలయం ఉద్యోగస్తులు. మండల సర్పంచ్ లు ఎంపీటీసీ లు గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

530 మంది ఉపాధ్యాయులకిచ్చిన శ్రీముఖులను వెనక్కి తీసుకోవాలి : మాజీ ఎమ్మెల్యే చిరంజీవులు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: బై జ్యూస్ కంటెంట్ లో విద్యార్థుల ఫోన్ నెంబర్ లు అప్ లోడ్ చేయలేదని పార్వతీపురం మన్యం జిల్లా లో 530మంది ఉపాధ్యాయులకు ఇచ్చిన శ్రీముఖాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బొబ్బిలి చిరంజీవులు డిమాండ్ చేశారు గురువారం ఈ సందర్భంగా ఆయన విలేకరితో మాట్లాడుతూ బై జ్యూస్ కంటెటు లో విద్యార్థుల ఫోన్ నెంబర్ లు అప్ లోడ్ చేయలేదని నేటివరకు జీతాలు చెల్లించకపోవడం ధారుణం మనీ అన్నారుగతంలో పాదయాత్ర చేస్తు అనేక వాగ్దానాలు చేసి మొసలి కన్నీళ్లు కార్చి ఓట్లు వేయించుకుని ఈరోజు ఉద్యోగులు ను ఉపాధ్యాయులును వివధ రకాల యాప్ లు తో వేధించండం సబబు కాదు అన్నారునాడు మా ముఖ్యమంత్రి చంద్రబాబు ఒకటవ తారీఖున జీతాలు ఇస్తే ఇప్పుడు 9 వ తేదీ వచ్చినా జీతాలు అందకపోవడంతో నిన్నను ఉపాధ్యాయ సంఘాలు కాళీ కంచాలు చూపిస్తూ నిరసన చేయడం తోనే అర్థం అయ్యింది దని ఈ ప్రభుత్వం మోసకారి ప్రభుత్వం అని అన్నారుమొన్న జరిగిన క్లాస్ రూం బేస్డ్ ఎసెస్మెంట్ లో పిల్లల ప్రశ్న పత్రాలు పై ప్రమాణాలు పాటించారా ఈ రాష్ట్ర ప్రభుత్వం పిల్లలు సిలబస్ లో లేని ప్రశ్నలు ఇచ్చి విద్యా ప్రమాణాలు ను నీరుగార్చింది ఈ వైసీపీ ప్రభుత్వం అని అన్నారు .సీపీయస్ మొదలుకొని అనేక రకాల హామీలు గుప్పించి ఏ హామిని అమలు చేయని ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక వర్గాలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉండి రాబోయే రోజుల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక వీరి సమస్యలు ను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామన్నారు.

బాల్య వివాహాలు సమాజానికి చేటు

విశాలాంధ్ర -విజయనగరంటౌన్: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు ముందడుగు వేసినప్పటికీ ఇంకను సామాజిక రుగ్మతలు వెంటాడుతున్నాయని సామాజిక పరివర్తన మార్పు సమాచార వ్యవస్థ (ఎస్బీసీసీ) జిల్లా సమన్వయ అధికారి బి. రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, వైద్యం, ఆరోగ్య రంగాలలో అభివృద్ధికి బాల్య వివాహాలు, రక్తహీనత వంటి అంశాలు అడ్డంకిగా మారాయన్నారు. ఇవి సమాజానికి చేటుగా ఉన్నందున వాటిని నిర్మూలించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. జిల్లా కలెక్టర్ ఎ. సూర్య కుమారి ఆదేశాల మేరకు గురువార%శీ% బాల్య వివాహాలు, రక్తహీనత, పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహనా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సుస్థిర లక్ష్యాలను సాధించేందుకు కృషి చేస్తున్నారని వివరించారు. మన రాష్ట్రంలో బాల్య వివాహాలు, రక్తహీనత అభివృద్ధికి అవరోధాలుగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో బాల్యంలోనే గర్భందాల్చిన వారిలో 59 శాతం మంది మహిళలు కేవలం రక్తహీనతతో మరణిస్తున్నారని వివరించారు. అలాంటి మరణాలు జరగకుండా అడ్డుకట్ట వేయాలంటే బాల్యవివాహాలను నిర్మూలించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్టు మీ దృష్టికి వస్తే మీరు టోల్ ఫ్రీ నంబరు 112 డయల్ చేయాలన్నారు. లేదా మీ ప్రిన్సిపల్, అంగన్వాడీ టీచర్, సచివాలయ సిబ్బంది, మహిళా శిశు అభివృద్ధి సంక్షేమశాఖ సిబ్బంది, తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లడం ద్వారా బాల్య వివాహాలను అరికట్టడానికి అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ఆర్. ఉమ, ఎఎన్ఎం కె.లక్ష్మీ, జి.మౌనికతో పాటు పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

13న జరిగే చిట్టి గురువులు అభ్యాసకుల పరీక్ష పై అవగాహన

విశాలాంధ్ర- తెర్లాం: తెర్లాం మండల కార్యాలయం లో 13 వ తేదీన జరగబోయే చిట్టి గురువులు అభ్యాసకుల పరీక్ష నిర్వహణ పై అవగాహన కార్యక్రమం లో గురువారం ఎంపిడిఓ ఎస్.రామకృష్ణ, ఎం ఈఓ జే.తిర్నాథ్, ఏపిఓ కేశ్వరావు, ఈ ఓ పి అర్డి రేగిడి.రాంబాబు, ఎంఆర్ఓ డి.రాజేష్ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మంచి విద్యతోపాటు చక్కని పౌష్టికాహారం అందించాలి : ఎంపీపీ

విశాలాంధ్ర-గంట్యాడ :మంచి విద్య తో పాటు చక్కని పౌష్టికాహారం అందించాలని ఎంపీపీ పీరు బండి హైమావతి అన్నారు గురువారం పెద మజ్జిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు మధ్యాహ్నం భోజన పథకము అమలు తీరును పరిశీలించారు పాఠశాలలో కల్పిస్తున్న వసతులు, విద్యా బోధన గురించి ఆరా తీశారు పాఠశాలలో విద్యార్థుల సంఖ్య మధ్యాహ్నం భోజన పథకాన్ని వినియోగించుకుంటున్న వారి సంఖ్య తదితరు వివరాలను అడిగి తెలుసుకున్నారు సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు అనంతరం వంటకాలను సందర్శించి అక్కడ పరిస్థితిని గమనించారు రోజువారి మెనూ అమల గురించి తెలుసుకున్నారు వంటకాలను నాణ్యతను రుచి చూసి అందులో లోపాలను హెచ్‌ఎం విజయలక్ష్మి కి తెలియజేశారు విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలి అన్నారు. ఎంపీపీ తో పాటు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జైహింద్ కుమార్ ఇన్చార్జ్ ఎంపీడీవో భానోజీ రావు ఎంఈఓ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కోకో పోటీలకు జిల్లా జట్టు



విశాలాంధ్ర-విజయనగరం టౌన్: నేటి నుండి ఈనెల 13వ తేదీ వరకు ప్రకాశం జిల్లా ఈ ధరలో జరగబోయే రాష్ట్రస్థాయి సీనియర్ స్త్రీ, పురుషుల కోకో పోటీలలో పాల్గొనే జిల్లా జట్లు గురువారం బయల్దేరాయి. పురుషుల జట్టుకు టీచర్స్ అకాడమీ, స్త్రీల జట్టుకు రిటైర్డ్ పి ఈ టి దివంగత రామకృష్ణ జ్ఞాపకార్థం వారి కుమారులు పి కిషోర్ మరియు ఎస్ ఎస్ ఎస్ స్పోర్ట్స్ మనోజ్ ఎస్ ఏ స్వామి క్రీడా దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పెనుమజ్జి విజయలక్ష్మి, చైర్మన్ పి చిన్న%శీ%నాయుడు మాట్లాడుతూ ప్రస్తుత క్రీడాకారులు విజయాలతో తిరిగి రావాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ప్రస్తుతం కో కో పోటీలకు గతంలో కన్నా ఆదరణ పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జట్టు కార్యదర్శి సిహెచ్ సత్యనారాయణ ఆర్గనైజింగ్ కార్యదర్శి కే గోపాల్ కోచ్ మేనేజర్లుగా బి శ్రీను, టి సత్యనారాయణ, పి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ఎగోటివలసలో మనఊరు- మనపోలీసు

విశాలాంధ్ర-సీతానగరం:పార్వతిపురం మన్యంజిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు అదేశాలు మేరకు మండలంలోని ఎగోటి వలస గ్రామపంచాయతీలో ' మన ఊరు మన పోలీసు' కార్యక్రమంను గురువారం రాత్రి పార్వతీపురం డి.ఎస్పీ సుభాష్ నిర్వహించారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు పోలీసుశాఖ సామాజిక అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని డిఎస్పీ సుభాష్ చెప్పారు .యువత సన్మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. మండలంలో నాటుసారా నియంత్రణ, పేకాట శిబిరాలపై దాడులు, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. యువతకు ట్రాఫిక్ నిబంధనల గురించి సైబర్ నేరాలపై స్త్రీలపట్ల వ్యవహరించే తీరు, ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టాల గురించి వివరిస్తూ యువత తప్పుదోవ పట్టకుండా ఉండాలన్నారు. అన్ని గ్రామాల్లో కార్యక్రమాన్ని నిర్వహించి అవగాహన కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎస్ఐ నీలకంఠం, సర్పంచ్, వార్డుసభ్యులు తదితరు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో రెండు వేల పక్కాగృహాల నిర్మాణమే లక్ష్యం : ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర- పార్వతీపురం టౌన్: మున్సిపాలిటీలో రెండు వేల పక్కా గృహాల నిర్మాణమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అప్పలనాయుడు ఆధ్వర్యంలో గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలక సంఘం పరిధిలో 3133 ఇళ్ల స్థలాలను మంజూరు చేస్తూ పట్టాలను రెండేళ్ల క్రితం అర్హులకు అందజేయడం జరిగిందని అయితే అందులో నర్సిపురం గ్రామం దగ్గర్లో వేసిన లేఅౌట్ పట్టణానికి చాలా దూరంగా కొండ దగ్గర ఉన్నందున రాష్ట్రస్థాయి అధికారులతో, ఆనాడు సంబంధిత మంత్రులతో ను మాట్లాడి ఆ లేఅౌట్ రద్దు చేయడం జరిగిందని, అలానే పురపాల సంఘం పరిధిలో వేసిన లేఅౌట్లలో స్థలాలు కొలతలు మార్పు చేయడం మూలంగా మరో 555 ఇళ్ల పట్టాలు రద్దు కాబడ్డాయి అన్నారు. అయితే వీరందరికీ వేరేచోట ఇల్లు పట్టాలు ఇప్పించడం జరుగు తుందని అన్నారు. పార్వతీపురం పురపాలక సంఘం ప్రజలు 1895 గృహాలు మంజూరు కాపాడ్డాయని అందులో ఇంతవరకు 794 ఇల్లు మాత్రమే పునాది స్తాయి గోడలు వరకు నిర్మాణాలు జరుపుకోవడం జరిగిందని ఇంకా మిగిలిన 615 మంది లబ్ధిదారులు ఇప్పటికీ ఇళ్ల నిర్మాణం ప్రారంభం చేయ నందున త్వరగా ఇల్లు నిర్మాణం పూర్తి చేసేందుకు అనుగుణంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఏ ఒక్క పట్టాదారునికి కూడా అన్యాయం జరగదు అని అందుకు అవసరం అయిన స్థలం సేకరించి మిగిలి ఉన్న లబ్ధి దారులకు అందజేయడం జరుగుతుంది అని ఎమ్మెల్యే తెలిపారు. కాబట్టి మన ప్రాంతలో ఇళ్ల నిర్మాణాలు త్వరిత గతిన పూర్తికి అన్ని శాఖల వారు కూడా కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సమీక్షలో చైర్ పర్సన్ బి గౌరీశ్వరి, వైస్ చైర్మన్ ఐ గుణేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, హౌసింగ్ ఏఈ, వివిధ వార్డుల కౌన్సిలర్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, సచివాలయం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. ..

వైసిపి నాయకుడి అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రి బొత్స

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని నీలకంఠరాజపురం గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటీసి కొత్తవలస ఏఎంసీ చైర్మన్ మూకల కస్తూరి భర్త మూకల సత్య నాయుడు(52) అనారోగ్యంతో మృతి చెందగా గురువారం అయన అంత్యక్రియల్లో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పాల్గొని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శి ఓదార్చారు. అలాగే సత్యంనాయుడు మృతిపట్ల మండలంలోని పలు గ్రామాల్లో ఆయన అభిమానులు దిగ్భ్రాంతి చెందారు.కాగా సత్యంనాయుడు మృతి వైఎస్సార్ పార్టీకి తీరని లోటని మండల పార్టీ పెద్దలు అన్నారు. ఈ అంత్యక్రియల్లో మంత్రి బొత్సతో పాటు స్థానిక ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు,డీసీసీబీ చైర్మన్ వీ.వీ చినరాము నాయుడు రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, వేపాడ,లక్కవరపుకోట, కొత్తవలస, జామి, మండలాల జెడ్పీటీసీలు, ఎంపీపీలు, శానాపతి అప్పలనాయుడు, తూర్పాటి వరలక్ష్మి, ముమ్మలూరు వెంకటలక్ష్మి, లెక్కల శ్రీదేవి,గొర్లె సరయు,దొగ్గ సత్యవంతుడు, గేదెల శ్రీనివాస్, సంది సోమేశ్వరరావు, నీలంశెట్టి గోపమ్మ,మండల పార్టీ అధ్యక్షుడు ముమ్ములూరి జగ్గిబాబు, జిల్లా బీసీసెల్ అధ్యక్షులు మెరపల సత్యన్నారాయణ, పలు గ్రామాల సర్పంచ్లు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జనగణన లేకుండా రిజర్వేషన్ శాతం పెంచడం సరైంది కాదు

జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గదుల

విశాలాంధ్ర విజయనగరం టౌన్ : జనగణన చేయకుండా రిజర్వేషన్ శాతం పెంచడం సరైన పద్ధతి కాదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గదుల వెంకట్రావు అన్నారు. ఈ విషయంపై గురువారం డి ఆర్ ఓ గణపతి రావు కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గదుల వెంకట్రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ చౌదరి ఆదినారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 103 రాజ్యాంగ సవరణ ద్వారా బీసీలకు 10 శాతం రిజర్వేషన్ పెంచడం జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. సమాజంలో రాజ్యాంగ రిజర్వేషన్ ద్వారా అభివృద్ధి ఫలాలు పొందలేని కులాలు ఎన్నో ఉన్నాయి అన్నారు. దేశంలో బీసీలు ,ఎస్సీలు ,ఎస్టీలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండడం చాలా బాధాకరం అన్నారు. వీరంతా రాజకీయాల్లో, విద్య, ఉద్యోగాలలో,వెనుకబడి ఉన్నారన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఓసి కులాలకు 10 శాతం రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడం బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందన్నారు. వెంటనే ప్రభుత్వం కుల గణన చేసి రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పందిరి లక్ష్మణరెడ్డి, గువ్వల రవికుమార్, దువ్వ వేణు, తమ్మిన సత్యనారాయణ, బంగారు రాజు, పట్నాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

24గంటలు గడిచిన పశువులకు జరగని పోస్ట్‌మార్టం

విశాలాంధ్ర -పార్వతీపురం: గురువారం ఉదయం నాల్గున్నర గంటల సమయంలో లారీఢీ కొనడంతో ముగ్గురుగాయపడగా, రెండుఎద్దులు మృతిచెంది ఒక ఎద్దుకు తీవ్ర గాయాలైన సంఘటన సీతానగరం-పార్వతీపురం సరిహద్దులో జరిగింది. పార్వతీపురం బిట్ పోస్టు పోలీ సులు వివరాలు వెంటనే నమోదు చేశారు. కానీ సీతానగరం సరి హద్దులో జరగడంవల్ల సాయంత్రంవరకు సీతానగరం పోలీసుల నుండి సమాచారం అందలేదని, అందుకే పశువులకు పోస్ట్ మార్టం నిర్వహించలేదని నిడగల్లు పశువైద్యులు రామారావు తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో సంఘటన తెలుసుకొని గాయపడిన పశువులకు కూడా చికిత్సచేశానని ఆయనతెలిపారు. పార్వతీపురం మండలం కారాడవలస గ్రామానికి చెందిన పిన్నింటి సాంబయ్య, దొగ్గ తిరుపతి, దొగ్గ రమేషులు కలసి నాటుబండ్లను తోలుకొని సీతానగరంనదిలో ఇసుకను తీసుకొని రావడానికి వెళుతుండగా ఈప్రమాదం జరిగింది. ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న ముగ్గురిలో ఒకరిపరిస్తితికూడా సీరియస్ కావడంతో అతన్ని మెరుగైన వైద్యచికిత్సకోసం విశాఖకు రిఫర్ చేశారు. రెండుఎద్లు మృతిచెంది, ఒకఎద్దు పరిస్తితి విషమంగా ఉందని, ముగ్గురూ చికిత్స పొందుతుండగా రైతులను ఆదుకునేందుకు తగుచర్యలు తీసుకోవాలని స్థానికులు అంటున్నారు. ఎడ్లతో పాటు ఎడ్లబండుల యజమానులు గాయపడటంతో వారికి అన్ని విధాలా న్యాయంచేయాలని, పశువులకు భీమా ఇప్పించాలని కారాడ వలస గ్రామస్తులు కోరుతున్నారు. పార్వతీపురం నుండి మెడికల్ ఇంటిమేషన్ ఆలస్యంగా వచ్చినందున కేసునమోదు ఆలస్యంగా జరిగినందున శుక్రవారం పశువులకు పశువైద్యుల పర్యవేక్షణలో పోస్ట్ మార్టంను చేయిస్తామని సీతానగరం ఎస్ ఐ నీలకంఠం తెలిపారు. ఇదిలాఉండగా ప్రమాదంలో మృతిచెందిన రెండుఎద్లుని రైతుల కుటుంబ సభ్యులు తెలియక పాతిపెట్టారని తెలిసింది. పోస్టుమార్టం విషయంలో జాప్యం జరగడంపై మనుష్యులకొక న్యాయమా? పశువులకు న్యాయమా అంటూ పలువురు చర్చించుకోవడం జరిగింది. కేసు నమోదు చేసినందున పాతిపెట్టిన పశువులని శుక్రవారం బయటకు తీసి పోస్ట్ మార్టం చేయనున్నారని తెలుస్తోంది.

ఓటుహక్కుపై అవగాహన ర్యాలీ : తహసిల్దార్

విశాలాంధ్ర-వేపాడ : 18 ఏళ్లు నిండిన ప్రతీ యువతీ యువకులు ఓటు నమోదు చేసుకోవాలని అవగాహన కల్పిస్తూ వేపాడ వల్లంపూడి గ్రామాలలో తహసీల్దార్ ఎస్ కృష్ణమూర్తి సారధ్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ యస్.కృష్ణంరాజు మాట్లాడుతూ ప్రతి యువతీ యువకులు ఓటరులుగా నమోదయ్యి తమ వజ్రాయుధం లాంటి ఓటు హక్కుతో సమ సమాజాభివృద్ధికి దోహదపడే విధంగా ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పట్నాయక్ జడ్పీటీసీ ఎస్. అప్పలనాయుడు, గ్రామ పెద్దలు రుద్ర వెంకటరమణ, వీఆర్వో బాలభాస్కర్ సచివాలయ సిబ్బంది విద్యార్థులు , పాల్గొన్నారు.